క్లుప్తంగా

మున్సిపల్ చైర్మన్‌కు వినతి



వినతిపత్రం ఇస్తున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బంది

జమ్మికుంట: మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావుకు మున్సిపల్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది గురువారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అవుట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వానికి వివరించాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది సంజీవ్, రాజేందర్, సారయ్య, రాజు, సంపత్, సదాశివారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, పాషా, నందు, రాజేందర్, కుమార్, సరోజన, రజిత, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

రామడుగు: జిల్లా కేంద్రంలో 27న కరీంనగర్ జిల్లా కురుమ సంఘం విద్యార్థి వసతి భవనం ప్రారంభోత్సవానికి కురుమ కులస్తులు భారీగా తరలిరావాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు కదారి వీరయ్య కోరారు. మండల కేంద్రంలో గురువారం ప్రారంభోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజ్ఞా పురస్కార్ అవార్డులు, కురుమ ప్రజాప్రతినిధులకు సన్మానం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎల్కపల్లి లచ్చయ్య, జిల్లా పంచాయతీ సంఘం అధ్యక్షుడు గట్టయ్య, నాయకులు మల్లయ్య, నరసింహరాజు, ఎల్లయ్య, అంజయ్య, పోచయ్య, కనకయ్య, రాయుడు, రాజేశం పాల్గొన్నారు.

కార్మికులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సనాజవేరియా

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ డాక్టర్ సనాజవేరియా ఆధ్వర్యంలో వావిలాల ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్టాన్, మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి, శాలవాడలోని చేనేత సహకార సంఘాల్లో వైద్య శిబిరం నిర్వహించారు. కార్మికులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, కళ్ల కలక, డ్రై డేపై అవగాహన కల్పించారు. టీబీ వ్యాధిపై గ్రామంలో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలత, ఎంపీటీసీ మల్లేశం, ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్టాన్ మేనేజర్ శ్రీనివాస్, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ సభ్యత్వ నమోదు



మాట్లాడుతున్న కాంపెల్లి అరవింద్

హుజూరాబాద్: సమస్యల పరిష్కారానికి విద్యార్థులు భారత విద్యార్థి ఫెడరేషన్‌లో చేరి పోరాటాలకు కలిసిరావలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎస్‌ఎఫ్‌ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. స్కాలర్‌షిప్ మీద ఆధారపడి చదువుకునే నిరుపేద విద్యార్థులకు సకాలంలో ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ దృక్పథంతో విద్య బోధించే విద్యా విధానం తీసుకురావాలనీ తెలిపారు. సీఎంకు ఎన్నికలు, సీట్లు కేటాయించడంపై ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేదని, పాఠశాలు, సంక్షేమ హాస్టళ్లను అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పాడిశెట్టి అభిలాశ్, అరవింద్, నవీన్, అజయ్ పాల్గొన్నారు.

అనాథలైన ఆడపిల్లలు



అంతిమయాత్రలో కూతురు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేటలో అలువాల తార గురువారం అనారోగ్యంతో మృతి చెందగా ఇద్దరు ఆడపిల్లలు దీపిక, ధనశ్రీ అనాథలయ్యారు. కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు పూర్తి చేశారు. తండ్రి వెంకటేశం గతంలో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కేజీబీవీలో ఎనిమిది, ఆరో తరగతి చదువుతున్న పిల్లలు తాతవద్ద దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. చిన్నారులను దాతలు ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

గండ్లు పూడ్చరు.. ప్రయాణం సాగదు

- వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు
- ప్రమాదాల బారినపడుతున్న ప్రయాణికులు
- రోజులు గడుస్తున్నా మరమ్మతుకు నోచుకోని వైనం
- అవస్థలు పడుతున్న ప్రజలు



గంగాధర: బొమ్మలమ్మగుట్ట సమీపంలో గండిపడ్డ రోడ్డు



బేతిగల్-కనపర్తి మధ్య ప్రమాదకరంగా రోడ్డు

గంగాధర/వీణవంక: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గంగాధర మండలంలోని రోడ్లకు గండిపడి రోజులు గడుస్తున్నా మరమ్మతు చేయడం లేదు. దీంతో ప్రజలు రాకపోకలకు తంటాలుపడుతున్నారు. గండి పూడ్చడం, మరమ్మతు పట్టించుకునే వారు కరువయ్యారని మండలంలోని కు రిక్యాల, కొండన్నపల్లి గ్రామాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిలోని గంగాధర మండలం కురిక్యాల గ్రామం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి న్యాలకొండన్నపల్లి గ్రామం ద్వారా కేజీబీవీ వరకు రూ.2.77 కోట్లతో తారురోడ్డు వేశారు. ఎగువన చెరువు మత్తడి నీరుతో పాటు, పంటపొలాల నుంచి వచ్చే వరద వెళ్లే వాగుపై బొమ్మలమ్మగుట్టకు సమీపంలో రోడ్యాం నిర్మించారు. భారీ వర్షాలకు రోడ్యాం వద్ద గండి పడింది. నెల రోజులు కావస్తున్నా గండి పూడ్చక పోవడంతో పాటు మరమ్మతు చేయక పోవడంతో పంటపొలాల వద్దకు వెళ్లే రైతులు అవస్థలు పడుతున్నారు. పర్యాటక కేంద్రంగా గుర్తించిన బొమ్మలమ్మలమ్మ గుట్ట, శివాలయానికి వెళ్లే భక్తులు, పర్యాటకులు సైతం ఇబ్బంది పడుతున్నారు.

వీణవంక మండలంలోని రోడ్లు మరమ్మతుకు నోచుకోవడంలేదు. రాత్రి, పగలు అని తేడా లేకుండా ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. మండలంలోని 26 గ్రామ పంచాయతీలుండగా చాలా గ్రామాల్లో వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయి. ఇటీవల ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కనపర్తి-వీణవంక గ్రామాల మధ్య తెగిన రోడ్డును పరిశీలించినప్పటికీ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో మరమ్మతుకు నోచుకోలేదు.

- బేతిగల్ ఊర చెరువు నుంచి భారీగా వరద నీరు దిగువకు చేరడంతో కనపర్తి-వీణవంక గ్రామాల మధ్య ఉన్న రోడ్డు తెగిపోయింది. సుమారు 200మీటర్ల పొడవున రోడ్డుకు ఇరువైపులు గండ్లు పడ్డాయి. రోడ్డు పూర్తిగా ప్రమాదకరంగా మారింది. ఒక్కో గుంత రెండు మీటర్ల లోతు ఉంటుంది. ఇక్కడ కల్వర్టు నిర్మించాలనే ప్రతిపాదనలు ఉన్నా ఇంతవరకు అమలు కాలేదు. దీంతో వర్షాలు కురిసినప్పుడల్లా రోడ్డు తెగిపోతోంది.
- కనపర్తి-బేతిగల్ గ్రామాల మధ్య రోడ్డుపైకి వరద నీరు చేరడంతో రోడ్డుకు ఇరువైపుల గండ్లు పడ్డాయి. ట్రాక్టర్లు, కార్లు వెళ్లలేని పరిస్థితి. రాత్రి వేళ రోడ్డు గుండా వెళ్లలేము. దీంతో బేతిగల్ గ్రామస్తులు జగ్గయ్యపల్లి, వల్భాపూర్ మీదుగా వీణవంకకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో ఆరుకిలోమీటర్ల దూర భారం అవుతోంది. బేతిగల్‌కు వచ్చే మోడల్ స్కూల్ ఆర్టీసీ బస్సు నర్సింగాపూర్, వల్భాపూర్ మీదుగా బేతిగల్‌కు వస్తుంది. దీంతో దూరం పెరిగి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.
- వల్భాపూర్-కేశవపూర్ మీదుగా జమ్మికుంటకు వెళ్లే దారిలో వంతెన వద్ద ఇటీవల వర్షాలకు భారీ గుంతలు పడ్డాయి. తాత్కాలిక మరమ్మతులు చేయించారు.
- వీణవంక-జమ్మికుంట ప్రధాన రహదారి వల్భాపూర్ ఎస్సీ కాలనీ వద్ద అండర్ బ్రిడ్జి కోసం నాలుగు నెలల క్రితం గుంత తవ్వి వదిలేశారు..
- బేతిగల్-కనపర్తి గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగా ప్రమాదకరంగా మారింది. రెండు రోజుల క్రితం మానకొండూరు మండలానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై బేతిగల్‌కు వస్తుండగా గుంతలో పడి గాయాలపాలయ్యారు.
- వీణవంక మండలానికి చెందిన ఇద్దరు యువకులు మూడు రోజుల క్రితం జమ్మికుంటకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వల్భాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీ వద్ద ప్రధాన రహదారిపై తీసిన గుంతలో పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు మరమ్మతు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈవిషయంపై పీఆర్ ఏఈ రాంబాబును వివరణ కోరగా బేతిగల్-కనపర్తి, కనపర్తి, వీణవంక గ్రామాల మధ్య రోడ్డు మరమ్మతుకు నిధులు మంజూరయ్యాయి. వర్షాలు తగ్గిన తర్వాత పనులు ప్రారంభమవుతాయని, కనపర్తి వద్ద బ్రిడ్జి నిర్మించనున్నట్లు తెలిపారు.

రాకపోకలకు ఇబ్బంది



రోడ్యాం వద్ద గండి పడటంతో రాకపోకలకు ఇబ్బంది పడాల్సి వస్తుంది. బొమ్మలమ్మగుట్టవద్దకు పర్యాటకులు, గుట్టకు సమీపంలో ఉన్న సహస్ర లింగేశ్వర ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుత శ్రావణ మాసంలో ఈప్రాంతానికి ఎక్కువ మంది పర్యాటకులు, భక్తులు వస్తుంటారు. వారి సౌకర్యం కోసం వెంటనే రోడ్డు మరమ్మతు చేయాలి.

– నేరెళ్ల పర్శరాములు, కురిక్యాల, గంగాధర

ప్రమాదకరంగా రోడ్డు



కనపర్తి శివారులో వీణవంకకు వెళ్లే దారిలో రోడ్డు తెగింది. బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోవడం లేదు. పొలాల వద్దకు వెళ్లాలన్నా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. శాశ్వత పరిష్కారం చూపాలి. కనపర్తి నుంచి బేతిగల్‌కు వెళ్లే దారి దుస్థితి అంతే. రైతులు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

– శ్రీనివాస్‌రెడ్డి, కనపర్తి, వీణవంక

మెరుగైన విద్యాబోధనతోనే అద్భుత ఫలితాలు

హుజూరాబాద్: ఉపాధ్యాయుల మెరుగైన విద్యా బోధనతోనే విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తారని జిల్లా విద్యాధికారి సీహెచ్ జనార్దన్ అన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మూడు రోజుల ప్రధానోపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. విద్యార్థుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని 2022–23 విద్యా సంవత్సరంలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు సామర్థ్యాల పెంపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, శంకరపట్నం, సైదాపూర్ మండలాల్లోని హెచ్‌ఎంలు హాజరయ్యారు. కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్‌రెడ్డి, మండల విద్యాధికారులు వెంకట నరసింహారెడ్డి, శ్రీనివాస్,రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

చదువుతోనే పేదల బతుకులు మారుతాయి

హుజూరాబాద్‌రూరల్: ఉన్నత చదువులతోనే నిరుపేదల బతుకులు మారుతాయని కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని సిర్సపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థినుల్లో ఉత్తమ ప్రతిభ చూపిన ఆరుగురికి కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకం కింద రూ.22,500 డీడీలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతిభ గల విద్యార్థులకు కెనరా బ్యాంకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఆత్మ రాష్ట్ర సభ్యులు, రైతు వంగల వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు ఉమ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తా



చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే రసమయి

గన్నేరువరం: ముఖ్యమంత్రి కేసీఆర్ మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి అవకాశం కల్పించారని, ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ విజయం సాధిస్తానని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బీఆర్‌ఎస్ ము ఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్షాలు ప్రజల్లో పాలనపై నమ్మకం కల్పించాలే తప్పా అసత్య ఆరోపణలు చేయొవద్దని హితవు పలికారు. అర్హులైన వారికి బీసీ బంధు, దళితబంధు పథకాన్ని వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజస్వామ్య పద్ధతిలో సమస్యలపై పోరాటం చేయాలని హితవు పలికారు. ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, మహిళా అధ్యక్షురాలు నవీన, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ అలువాల కోటి, సర్పంచు, ఎంపీటీసీ ఫోరంల మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సర్పంచ్ పుల్లెల లక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీ



హుజూరాబాద్: చంద్రయాన్ –3 విజయవంతమైన సందర్భంగా శాస్త్రవేత్తలను పొగుడుతూ వీఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీవీఎన్ హనుమకుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇస్రో శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి లక్ష్యం, ఆశయంతో ఉన్నత చదువులు చదవాలని కోరారు. శాస్త్రవేత్తలు ప్రపంచానికి ఆదర్శమని కొనియాడారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



గంగాధర: సభ్యత్వ సేకరణలో నాయకులు



చొప్పదండి: పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

గంగాధర: విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కట్టా రవీంద్రాచారి, పిన్నింటి తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం ఎస్టీయూ సభ్యత్వ నమోదు నిర్వహించారు. పీఆర్సీ అమలు, జీవో 317 వల్ల నష్ట పోయిన ఉపాధ్యాయులందరికి న్యాయం చేయాలన్నారు. బదిలీ, పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయాలని, సీపీఎస్ రద్దు చేసి పాతపెన్షన్ విధనాం అమలు చేయాలన్నారు. ఎస్టీయూ నాయకులు పీఆర్ శ్రీనివాస్, సాన కిషన్, బుచ్చయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, మిస్బా తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: హైదరాబాద్‌లో సెప్టెంబర్ 1న ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి నిర్వహించే మహాధర్నా విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి కోరారు. డీటీఎఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా మండలంలో పర్యటించారు. ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి సముద్రాల అంజయ్య, మండల శాఖ అధ్యక్షుడు జి. శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రాజు, పాల్గొన్నారు.



తిమ్మాపూర్‌లో..

తిమ్మాపూర్: పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, విద్యావలంటీర్ల నియామకం లేక ఉపాధ్యాయులపై భారం పడుతోందని డీటీఎఫ్ రాష్ట్ర నాయకుడు రఘుశంకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఉమారాణి అన్నారు. సెప్టెంబర్ 1న ధర్నాను,డీటీఎఫ్ చేపట్టిన విద్యా, వైజ్ఞానిక రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్ర మంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాంమోహన్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు రఘునందనాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

హెచ్‌ఎంలకు శిక్షణ



శిక్షణ ఇస్తున్న నోడల్ అధికారులు

రామడుగు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గురువారం ఎమ్మార్సీలో పీఎఫ్‌ఎంఎస్‌లో అకౌంట్స్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నోడల్ అధికారులు నర్సింహారెడ్డి, మోహన్ అక్కౌంట్స్ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం కార్యవర్గం

చిగురుమామిడి: చిగురుమామిడి మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఎన్నికలు గురువారం నిర్వహించారు. అధ్యక్షురాలిగా దుస్స రాజమణి, ఉపాధ్యక్షుడిగా రావుల మనోహర్, కార్యదర్శిగా తాల్లపల్లి సుజాత, సహాయకార్యదర్శిగా బింగి సరోజన, కోశాధికారిగా మట్టిల కొంరయ్య, గౌరవాధ్యక్షురాలిగా సాంబారి భారతమ్మ ఎన్నికయ్యారని మాజీ అధ్యక్షుడు బుర్ర భాస్కర్ తెలిపారు. అనంతరం తహసీల్దార్ నరేందర్‌ను కలిశారు.

● కోకాపేటకు తరలిరావాలి

తిమ్మాపూర్: పురిగిరి క్షత్రియ(పెరిక) సంఘం నూతన భవనానికి 27న కోకాపేటలో భూమిపూజ చేయనున్నామని సంఘం రాష్ట్ర నాయకుడు మండలంలోని మక్తపల్లి గ్రామానికి చెందిన గాండ్ల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమానికి జిల్లా, మండలంలోని పెరిక కులస్తులు భారీగా హాజరు కావాలని కోరారు.

● ఆరోగ్యబీమా అమలు చేయాలి

చొప్పదండి: ధూపదీప నైవేద్య అర్చకులకు రూ. ఐదులక్షల ఆరోగ్యబీమా అమలు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు గురువారం డీడీఎన్ అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింహాచలం ప్రభాకరాచర్యులు, జిల్లా అధ్యక్షుడు నాగరాజు సంపత్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు వినతిపత్రం అందించారు.

● మొక్కులు చెల్లించుకున్న సురేశ్

గన్నేరువరం: మానకొండూర్ ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌కు టికెట్ కేటాయించడం పట్ల బీఆర్‌ఎస్ యువజన విభాగం మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేశ్ గురువారం కొండగట్టు అంజన్న సన్నిధిలో మొక్కులు చెల్లించుకున్నాడు.

● విజయవంతం చేయండి

మానకొండూర్: మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్‌లో గ్రామీణ భారత క్రీడా స్ఫూర్తి సంస్కృతి ఉత్సవంలో భాగంగా 26న నిర్వహించే ఆటలపోటీల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈశా గ్రామోత్సవ నిర్వాహకులు తెలిపారు.

● అంబేడ్కర్ యువజన సంఘం కమిటీలు

శంకరపట్నం: మండలంలో అంబేడ్కర్ సంఘం యువజన సంఘం కమిటీలను నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్ గురువారం తెలిపారు. మెట్‌పల్లికి చెందిన వంతడ్పుల సతీష్‌ను సంఘం మండల అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా ఓదెలు, మానకొండూర్ నియోజకవర్గం అధ్యక్షుడిగా శ్రీనివాస్‌ను నియమించామన్నారు.

● అధికారుల దుమ్మా.. సభ వాయిదా

ఇల్లందకుంట: మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. గురువారం జరగాల్సిన సమావేశం పూర్తిస్థాయి కోరం ఉన్నా సమావేశానికి అధికారులు హాజరుకాకపోవడం పట్ల ఎంపీపీ సరిగొమ్ముల పావని అసహనం వ్యక్తం చేశారు.

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. సభ్యులు గైర్హాజరు కావడంతో కోరంలేక మండల సభ వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో జయశ్రీ తెలిపారు.

● రైతులు సభ్యత్వం తీసుకోవాలి

మానకొండూర్‌రూరల్: రైతులు సహకార సంఘాల్లో సభ్యత నమోదు తప్పకుండా చేసుకోవాలని అస్సాం రాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే కలిత అన్నారు. మండలంలోని జగ్గయ్యపల్లిలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో సహకార సంఘాల రైతుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.

● బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

వీణవంక: రాబోయే అసెంబ్లీ అన్నికల్లో హుజూరాబాద్‌లో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి గెలవాలని శుక్రవారం మండల కేంద్రం నుంచి ఇల్లందకుంట దేవస్థానం వరకు పాదయాత్ర చేపడతామనిని ప్రకటించారు.

● ఎమ్మెల్సీని కలిసిన నాయకులు

వీణవంక: హుజూరాబాద్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని నియమించడం పట్ల పార్టీ రాష్ట్ర నాయకులు మాడ సాదవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు గురువారం హైదరాబాద్‌లో కౌశిక్‌రెడ్డిని కలిసి సన్మానించారు. మంత్రి హరీశ్‌రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌ను కలిశారు.

● రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

తిమ్మాపూర్: మండలంలో మహాత్మానగర్ శివారులో రాజీవ్ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు... బెజ్జంకి మండలం లక్ష్మీపూర్‌కు చెందిన లక్ష్మారెడ్డి అదే మండలం దేవక్కపల్లికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి వేర్వేరుగా రెండు బైకులపై కరీంనగర్ వెళ్తున్న క్రమంలో ఒక బైక్‌ను మరో బైక్ ఢీకొనడంతో ఇద్దరూ రోడ్డుపై పడ్డారు. లక్ష్మారెడ్డి వాహనం పక్కన కల్వర్టులో పడిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సంఘటన స్థలానికి బ్లూకోల్ట్స్ సిబ్బంది లక్ష్మీనారాయణ చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు.

కలిసికట్టుగా పనిచేస్తేనే విజయం



నాయకులతో ఎమ్మెల్యే బసవరాజు ముత్తిముద్

రామడుగు: కార్యకర్త, నాయకులు కలిసికట్టుగా పనిచేస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం తథ్యమని కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే బసవరాజు ముత్తిముద్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడారు. తిర్మలాపూర్‌లో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సహపంక్తి భోజనం చేశారు. మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, నాయకులు పలువురు పాల్గొన్నారు.

వంద రోజులు కష్టపడితే అధికారం మనదే..

వీణవంక: తెలంగాణ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కారును కోరుకుంటున్నారని, వంద రోజులు కష్టపడితే అధికారం మనదేనని అస్సాం రాష్ట్రం సోనారి ఎమ్మెల్యే ధర్మేశ్వర్ కొన్వర్ అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో మహిళ రిజర్వేషన్ పాటించలేదని ఆరోపించారు. సీఎం కేసీఆర్‌ను మెప్పించిన తర్వాత కవిత రిజర్వేషన్ల గురించి మాట్లాడాలని హెద్దేవా చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు ప్రజలకు వివరించాలి

చిగురుమామిడి: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని, ఉత్తరప్రదేశ్ మొహాలీ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ శశాంక్‌త్రివేది అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలతో ముఖాముఖీ నిర్వహించారు. కేంద్రం నిధుల ద్వారా ఇందుర్తి–హుస్నాబాద్, ఇందుర్తి–గాగిరెడ్డిపల్లి వరకు రూ.39 కోట్లతో జరిగే డబుల్ రోడ్డు పనులను నేతలతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్‌రెడ్డి, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, జన్నపురెడ్డి, హుస్నాబాద్ అసెంబ్లీ కోకన్వీనర్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

శంకరపట్నం: బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ మంత్రి గంగుల కమలాకర్ ఇంటి ముట్టడికి వెళ్తున్న నాయకులను గురువారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగు అనిల్ మాట్లాడుతతూ ప్రజాస్వామ్యయుతంగా ధర్నాకు వెళ్తున్న కార్యర్తలను అరెస్టుచేయడం అప్రజాస్వామికమన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజిరెడ్డి, సమ్మిరెడ్డి, నరేందర్, జగ్గారెడ్డి, నరేష్, తిరుపతిరెడ్డి, వీరస్వామి పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని నాయకులను ఇల్లందకుంట పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ 2018 ఎన్నికల హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. అరెస్టయిన వారిలో నాయకులు రమణారెడ్డి, ఆరెల్లి శ్రీనివాస్, సర్పంచ్ గురుకుంట్ల సాంబయ్య, పవన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.